# లోక విద్యా ప్రపంచం

పక్షపత్రిక

లోకవిద్యాధరుల గొంతు

సంపుటి-1, సంచిక-2 1-సెప్టెంబర్ - 2013 సంపాదకుడు & ప్రచురణ కర్త : టి. నారాయణ రావు వెల. రూ. 2


## డాలర్ బానిసత్వానికి స్వస్తి పలకండి - లోకజ్ఞానం ఉపయోగించండి

మన చుట్టూ జరుగుతున్న విషయాల్ని గమనిస్తూ మన కుటుంబ, గ్రామ, ప్రాంత, దేశపరిస్థితుల్ని బాగుచేసుకోవటానికి మాట్లాడే, ఆలోచించే వారందరూ లోకజ్ఞానులే. వారి ముందు నాకున్న లోకజ్ఞానంతో , లోకవిద్యా దృక్పథంతో మన సమాజాన్ని బాగుచేసుకునే ప్రయత్నమే ఈ వ్యాసం.

ఎవ్వరేం లెక్కలు, వత్రాల్నీ చూపినా ప్రస్తుత ప్రాంపచీకరణలో అన్ని దేశాల ప్రజల భవిష్యత్తునూ, భారతదేశంతో సహా "డాలర్" నిర్దేశిస్తోంది. మనం రోజు వాడే రూపాయలకీ 'డాలర్'కీ తేడా తెల్సుకుంటే మన భవిష్యద్దర్శనం మనకే గోచరమౌతుంది. ఈ క్రింది సత్యాలు మనల్ని ఆశ్చర్యం గొల్పకమానవు.

స్థానిక వస్తువుల్ని సంతలోనూ కొనుగోలు చేసే రోజుల్లో, నూలు బట్టల్నీ, కుండల్నీ (చన్నీళ్ళకోసం), కుటీర పరిశ్రమల వస్తువుల్ని (అగ్నిపెట్టెలు, కొవ్వొత్తులు, కిరసనాయిలు, లైట్లు, చెక్క కుర్చీలు) వాడే రోజుల్లో వజ్రాలు, ముత్యాలు, నూలు బట్టలు ఎగుమతిచేసే రోజుల్లో 13 డాలర్లకి 1917లో ఒకరూపాయి మనం ఇచ్చేవాళ్ళం.

మన రూపాయలు ప్రభుత్వ అనుమతితో బంగారం నిల్వలనుబట్టే రిజర్వు బ్యాంకు ముద్రిస్తుంది. అందుకే మన రిజర్వు బ్యాంకు గవర్నరు ప్రతీ రూపాయకు చెల్లింపు నేను బంగారం రూపేణా చేస్తానని హామీని ముద్రిస్తారు. అంటే మన రూపాయికి బంగారం హామీ.

కానీ అమెరికా "డాలర్" పై ఆ ప్రభుత్వం నేను 'దీనిలో ఉదహరించిన మొత్తం" బాకీ పడ్డానని ముద్రిస్తుంది. అంటే అమెరికా ప్రభుత్వం ఆ కాయితానికి హామీ. ఆ ప్రభుత్వ నిర్ణయం మేరకు ఆ హామీని అమలుజరపటానికి ఆ ప్రభుత్వం మాత్రమే హామీ. డాలర్లుకి అంతర్జాతీయంగా వస్తువుల్ని ప్రధానంగా పెట్రోలు, డీజల్ ఉత్పత్తి దేశాలు ఇవ్వటానికి సిద్ధపడినంతకాలం దానికి విలువుంది. ఇతర దేశాలన్నీ తమ వస్తువుల్నీ, సేవల్ని డాలర్లకివ్వమంటే డాలర్ల విలువ శూన్యమౌతుంది. అమెరికాలోని వట్టి కాగితాల ఖర్చుతో డాలర్‌గా అమెరికా చలమణీ చేసే కాగితాలని మనం వ్యతిరేకించనంత కాలం డాలరు బానిసత్వం నిరాఘాటంగా సాగుతుంది.

విదేశీ వస్తువుల వ్యామోహంతో ప్రపంచ వ్యాప్తంగా డాలర్ల కోసం ఎగబడుతున్నారు. కనుక డాలరు విలువ మనకీ రోజు చుక్కలు చూపిస్తోంది. 1947 సంవత్సరంలో డాలరు విలువ రూపాయికి సమానమైతే ఈ రోజు దాని విలువ 70 రూపాయిలకి పెరిగిపోయింది.

మారణాయుధాల సేకరణ పెరిగే కొలదీ డాలర్ విలువ పెరుగుతోందనేది తూర్పున సూర్యుడు ఉదయిస్తాడనేటంతటి సత్యం

మనదేశంలో ఈ డాలర్లు దేనికోసం ఉపయోగిస్తున్నామో ఒకసారి గమనిద్దాం. ఈ క్రింది వాడకాలలో మన బంగారం అమెరికా కాగితంగా మారిపోతోంది. దీన్ని నిరోధించాలంటే ప్రత్యామ్నాయంగా దేశీయ ఉత్పత్తుల వాడకంను ప్రోత్సహించాలి. మనం రోజువాడే వస్తువుల పట్టికను క్రింద పేర్కొంటున్నాం.

1. సబ్బుల వాడకంలో : లక్స్, లైఫ్‌బాయ్, రెక్సోనా, లిరిల్, డౌ, పియర్స్, హమామ్, లెసాన్సీ, క్యామి, పామెలివ్..
2. శీతల పానియాలు : కోకోకోలా, పెప్సికోలా, స్ప్రైట్, మాజ, లిమ్కా
3. టూత్ పేస్టులు : కొల్గేట్, క్లోజప్, రీ ఒరల్ బీ, పెప్సోడెంట్, ఫోర్‌హన్స్
4. గడ్డం సబ్బులు : పామోలివ్, ఓల్డ్‌స్పైస్, జిల్లెట్
5. బ్లేడ్‌లు : 7'O క్లాక్ 365, జిల్లెట్
6. ఫేస్ ఫౌడర్లు : పాండ్స్, ఓల్డ్ స్పైస్, జాన్సన్, షవర్‌టూషవర్
7. పాలపొడులు : అనిక్‌స్ప్రె, మిల్కాన, ఎవ్రీడే మిల్క్, మిల్క్ మేడ్
8. షాంపులు : ఆల్ క్లియర్, హలో, నైసిల్, సన్‌సిల్క్, డౌ, హెడ్ అండ్ షోల్డర్, పాంటీన్
9. ఫోన్ సర్వీస్‌లు : ఒడాఫోన్, డొకొమో
10. తిండి పదార్థాలు : మెక్‌డొనాల్డ్, కె.ఎఫ్.సి. సబ్‌వె, పిజ్జాహట్ ఎ & డబ్ల్యూ
11. సెల్‌ఫోన్లు పరికరాలు : సామ్‌సంగ్, ఆపిల్, హెచ్‌టిసి, సోని, నోకియా
12. మోటార్ సైకిల్ : హోండా, యమహ
13. బూట్లు : నైక్, రీబాక్, ఆదిదాస్, కాన్వర్స్
14. జీన్స్ & టీషర్ట్స్ : లీ, లెవిస్, మస్‌పోలో, బెరిటాన్
15. చేతి గడియారాలు : టామి, సిటిజన్, జొడాక్, టిఫ్సాట్
16. ప్రభుత్వ మారణాయుధాల కోసం

ఇలాగే కొన్ని వందల కంపెనీల వస్తువులు భారతదేశంలో ప్రజలు కొంటున్నారంటే అమెరికా ప్రభుత్వానికే మద్దతు వలుకుతున్నారన్నమాట డాలరు బానిసత్వంలో మునిగారన్నమాట.

వీటితో పాటు మనలోని భావోద్వేగాలను ఉపయోగించుకొని తమ కంపెనీల పేర్లలో భారత లేదా హిందూలాంటి శబ్దాలను ఉపయోగిస్తూ మనదేశం నుంచి డాలర్లు తీసుకెళ్ళే అతిపెద్ద కంపెనీ హిందుస్థాన్ లివర్, ఈ కంపెనీ పేరుతో 'హిందూ' శబ్దం తప్ప మిగతాదంతా విదేశీయమే. ఈ సందర్భంలో విదేశీ వస్తువులను బహిష్కరించాలనీ, యంత్రాలను బహిష్కరించాలనీ ఉద్యమ సమయంలో మహాత్ముడి మాటలు స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

విదేశీ వస్తువులను బహిష్కరించమనే మీరు సింగర్ కుట్టు మిషన్‌ను ఎలా అనుమతిస్తారనే ప్రశ్నకు బాపు సమాధానమిస్తూ "నా తల్లులు, సోదరీమణులు సూదులతో బట్టలు కుట్టి కుట్టి కళ్ళ జబ్బులు తెచ్చుకుంటున్నారు. దీనికి ప్రత్యామ్నాయం లేదు కనుక దీనిని కొంతకాలం అనుమతించక తప్పదు. కాని ప్రత్యామ్నాయాలు ఉన్నప్పుడు దూర ప్రాంతాల వస్తువులను బహిష్కరించవలసిందే".

ఈ సందర్భంలో మనకి ప్రత్యామ్నాయాలు కనిపించిన చోటనైనా స్వదేశీ వస్తువులు వాడితే మన వస్తువులని విదేశాలకు ఎగుమతి చేయగలిగితే రూపాయికి డెబ్బై డాలర్లు సంపాదించడం పూర్వ వైభవం సంపాదించటం పెద్ద సమస్య కాదు. ఈ క్రింది ప్రత్యామ్నాయ వస్తువులు నాకు తెలిసిన వాటిల్లో కొన్ని ఇస్తున్నాను.

1. దుస్తులు : ఆప్కో, ఖాదీభండార్, కోఆప్టెక్స్ మరియు ఇతర స్వదేశీ సంస్థలు, మిల్లులు
2. బూట్లు, చెప్పులు : బాటా, చావ్‌డా, లిడ్‌కాప్, పారాగాన్‌తోపాటు మన ప్రాంతంలో తయారయ్యేవి.
3. శీతల పానియాలు : స్థానిక సోడా, నిమ్మకాయ సోడా, లస్సి, కొబ్బరినీళ్ళు, నీర
4. సబ్బులు : సింతాల్, సంతూర్, మెడిమిక్స్, నీమ్ ఇతర స్థానిక ఉత్పత్తులు
5. టూత్ పేస్టులు : నీమ్, బబుల్, వీకో, డాబర్, ప్రామిస్, స్థానికంగా లభించే పళ్ళపొడులు
6. టూత్ బ్రష్‌లు : ప్రూవ్‌డెంట్, అజంతా
7. గడ్డం సబ్బులు : గోద్రెజ్, హిమామి, విజాన్
8. బ్లేడ్‌లు : సూపర్‌మాక్స్, తోపాస్, లేసర్, అశోకా
9. పేస్ పౌడర్లు : సంతూర్, గోకుల్, సింతాల్, బోరోప్లస్
10. పాలపొడులు : అమూల్, అమూల్యవరూ, ఇండియానా
11. షాంపులు : నిర్మా, వెల్‌వెట్
12. మెబైల్ సర్వీస్‌లు : దూచీూ, ఎయిర్‌టెల్, రిలయన్స్, టాటా
13. తినుబండారాలు : స్థానిక హెూటళ్ళు, మిఠాయి దుకాణాలు, జైభవాని
14. మొబైల్స్ : మైక్రోమాక్స్, కార్బన్, వర్జిన్
15. మోటర్ సైకిల్ : హీరో, రాయల్ ఎన్‌పీల్డ్
16. జీన్స్ & టిషర్ట్స్ : స్పైకర్, కెలాంజ్
17. వాచీలు : టైటాన్, సోనాట, పాస్ట్రాక్

పై ఉదాహరణలు అతికొద్ది మాత్రమే. ఏ దేశంలోనైనా, సమాజం స్థానికంగా తనకాళ్ళమీద తనే నిలబడాలంటే స్థానిక సంస్థలలో ఉత్పత్తి అయ్యే వస్తువులను, చిన్న వ్యాపారస్థుల దగ్గర, తోపుడు బండ్ల వారిదగ్గర, వారాంతపు సంతలలోను కొనుగోళ్ళు చెయ్యటమే. కొద్దిగా ఎక్కువ ధర పెట్టినా మన డబ్బు కాగితాలుగా మారకుండా బంగారంలా ఉండిపోతుంది.

భారతదేశ జాతి పునర్నిర్మాణంలో నూలు దుస్తులు, చేతివృత్తుల వారి వస్తువులు స్థానిక బజారులు, కుటీర పరిశ్రమ వస్తువులు జాతి గౌరవాన్ని నిలపడమే గాక డాలరు బారినుండి భారతదేశాన్ని విముక్తి చేస్తామని ప్రగాఢంగా విశ్వసించే వారి ఉద్యుక్తత మీదే ఆధారపడి ఉందని విశ్వసించే వారందరు ఏకం కావాలని విస్తృతంగా ప్రచారం చేయడం సభలు, సమావేశాలలో చెప్పాలని తద్వారా రెండవ స్వాతంత్ర్య సంగ్రామం ప్రారంభించాలని లోకవిద్య ప్రపంచం ప్రగాఢంగా విశ్వసిస్తుంది.

అటువంటి వారితో కలిసి పనిచెయ్యడానికి సంసిద్ధంగా ఉంటుంది. అందుకే ఈ పత్రికలోని వ్యాసాలపై ఏ ఒక్కర్కీ పేటెంట్, కాపీరైటు లేవు.

- నారాయణరావు

**జ్ఞానం ఏ ఒక్కరి సొత్తు కాదు. ఇతరులను దోచుకోవటానికి పనికొచ్చేది జ్ఞానం కాదు.**

**వ్యక్తిత్వ వికాసానికి సమాజంలో అందరికి ఉపయోగపడేది జ్ఞానం.**

# సమైక్యాంధ్ర పోరాటం - 'లోకవిద్య' అవగాహన

లోకవిద్యా ప్రపంచం, ఫిబ్రవరి 2012 సంచికలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు డిమాండ్‌ను గురించి పరిశీలించడం జరిగింది. తదనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన నేపథ్యంలో విభజన నిర్ణయానికి వ్యతిరేకంగా ఆంధ్ర, రాయలసీమ జిల్లాలలో పెద్ద ఎత్తున ప్రజావ్యతిరేకత వ్యక్తమైంది. దీనికి తోడు ఆంధ్ర, రామలసీమ జిల్లాల నుండి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నిరసన కూడా తోడైంది.

**ఉద్యమానికి ప్రధాన కారణాలుగా భావిస్తున్న అంశాలు**

1) కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజాప్రతినిధులు, పెట్టుబడిదారులు, పట్టణ మధ్యతరగతి ప్రజలు, లోకవిద్యాధర సమాజం నుండి కొంతభాగం, ఉద్యోగ సంఘాల నుండి నిరసనలు వెల్లువెత్తాయి.

2) ఒకవేళ సమైక్య నినాదం నిరాకరించబడి, విభజన అనివార్యమైతే, అప్పుడు

ఎ) విభజింపబడే రాష్ట్రంకు న్యాయబద్ధమైన నీటి వనరుల పంపకం.

బి) హైదరాబాద్‌కు ప్రత్యేక ప్రతిప్రత్తిస్థాయి! అంటే శాశ్వత ఉమ్మడి రాష్ట్ర రాజధాని, కేంద్రపాలిత ప్రాంతం, ప్రత్యేక రాష్ట్రస్థాయి

'లోకవిద్య' గతంలో అభిప్రాయపడినట్లు, విభజన లేక సమైక్యం అనే అంశాలకు మూలం హైదరాబాద్. హైదరాబాద్ ద్వారా వస్తున్న ఆదాయంపై నియంత్రణ, స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు, జీవనోపాధి అవకాశాలు. ఈ డిమాండ్ల వెనుకనున్న కారణాలేమిటో మరొక్కసారి పరిశీలిద్దాం.

హైదరాబాద్,గత రెండు దశాబ్దాలుగా జనాభా పెరుగుదల, పారిశ్రామిక పెట్టుబడిరంగం, సేవా/వినోద/ఐటి/ మొదలైన రంగాల్లో అలవిమాలిన 'అభివృద్ధి' దిశగా అడుగువేసింది. కోస్తా, రాయలసీమ, తెలంగాణా, ప్రాంతాల్లోని 'పూర్వపు భూస్వామ్య వర్గం' ఉత్పాదక, సేవారంగాల్లో గత 20 సంవత్సరాలుగా భారీ పెట్టుబడులు పెట్టడం జరిగింది. పర్యవసానంగా విదేశీ పెట్టుబడులతో నడిచే ఐ.టి. సంస్థలు హైదరాబాద్‌లో అడుగుపెట్టి తమ కార్యకలాపాలు నిర్వహించడం అదనపు ఆకర్షణగా అగుపించింది. అయితే యీ అభివృద్ధి ద్వారా 'వినియోగ సంస్కృతి', పట్టణ నాగరిక సమాజంలో క్రమంగా వేళ్ళూనుకొని, నిత్య జీవితంలో భాగంగా అంగీకరించడం జరిగింది.

తెలంగాణాతో పోలిస్తే, యీ పెట్టుబడులలో 'సింహభాగం' ఆంధ్రా ప్రాంతానికి చెందిన, భూస్వామ్య, పెట్టుబడి దారి వర్గానికి చెందినవి. రెండు ప్రాంతాల సాగుభూముల విలువలో గల వ్యత్యాసం. 'ఆంధ్రపెట్టుబడులు' గణనీయంగా పెరిగేందుకు దోహదపడ్డాయి. తద్వారా ఆంధ్రప్రాంతపు పెట్టుబడిదారులు, తమ ప్రత్యర్థులైన తెలంగాణా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు భిన్నంగా, ప్రభుత్వ వ్యాపార, రాజకీయ విధాన నిర్ణయాల్లో నిగూఢంగా తమ మాట చెల్లుబడి చేసికోగలిగారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌ను సమర్థిస్తూ, రాష్ట్రంలో యింతకు ముందున్న 'యధాస్థితి' కొనసాగి తమ పెట్టుబడులపై ఎటువంటి అడ్డంకులు లేని నిరంతర లాభార్జనను వారుకోరుకుంటున్నారు.

రాజకీయ అనివార్య కారణాలవలన, రాష్ట్ర విభజన హైదరాబాద్‌ను తెలంగాణా రాష్ట్ర రాజధానిగా చేయడం జరిగితే, హైదరాబాద్‌ను కనీసం 30 సంవత్సరాలపాటు ఉమ్మడి రాజధానిగా ఉంచాలన్నది వారికోరిక. ఎందుకంటే లక్షల కోట్లు భారీ వ్యయంతో నిర్మించి, నిర్వహించి ప్రభుత్వానికి బదాలయించే ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు, ఎక్స్‌ప్రెస్‌వే, మెట్రోరైలు లాంటి మెగా ప్రాజెక్టులలో వారి పెట్టుబడులు, ప్రభుత్వంతో చేసికొన్ని ఒప్పందాలు, అనుకున్న విధంగా లాభార్జనకు 30 సంవత్సరాలకాలం కావాలి. హైదరాబాద్ రాజధానిగా ప్రత్యేక తెలంగాణా ఏర్పడితే లాభాల మాట అటుంచి పెట్టుబడులకే మోసం వచ్చే ప్రమాదం ఉంది. యిక ఈ ప్రాజెక్టులలో పనిచేసే ఉద్యోగులు లోకవిద్యాధర సమాజానికి చెందిన తెలంగాణేతరులు. వారు తమ జీవన భృతిని, ఇల్లు వాకిలి, తమ బిడ్డల చదువు మొదలైనవన్ని రాజధాని అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసికోవడం జరిగింది. ఈ ప్రక్రియలో తమకు తెలియకుండానే పెట్టుబడిదారి అవలక్షణమైన 'వస్తు వినియోగ' చట్రంలో ఇరుక్కోవడం జరిగింది. ఈ వర్గానికి చెందిన ప్రజలు హైదరాబాద్ నుండి వెళ్ళిపోవడం జరిగితే, తాము నిర్మించిన 'వినియోగదారుల' మార్కెట్లు కుప్పకూలి, పెట్టుబడులపై లాభార్జన గణనీయంగా తగ్గిపోతుంది. అందువల్లనే పెట్టుబడిదారులు, ఈ స్థితిని 'యధాతథంగా' ఉంచి, తమ శాశ్వత వినియోగదారులుగా వారు ఉండాలని కోరుకుంటున్నారు.

కోస్తాంధ్ర, రాయలసీమ నుండి వచ్చి ప్రస్తుతం 'వలసవాదులు'గా పిలువబడుతున్న చిన్న వ్యాపారస్తులు, ఉద్యోగులు, రవాణా తదితర రంగాలకు చెందినవారు, హైదరాబాద్ పెట్టుబడి కేంద్రంగా తన ప్రభావాన్ని కోల్పోయిన రోజు, తమ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని భయపడుతున్నారు. మరోవైపు తెలంగాణాకు చెందిన లోక విద్యాధర సమాజం, ప్రస్తుతం హైదరాబాద్‌లో నెలకొన్న ఉపాధి అవకాశాలు తమకే స్వంతం కావాలని భావిస్తున్నాయి. సమైక్యాంధ్ర ఉద్యమం, తమ దీర్ఘకాలిక ఆకాంక్షలకు అడ్డుకట్టవేసే ప్రయత్నంగా వారు భావిస్తున్నారు.

ప్రపంచీకరణ ప్రవేశపెట్టబడిన కొన్ని దశాబ్దాల తరువాత హైదరాబాద్‌లో స్థిరపడిన లోకవిద్యాధర సమాజం దిగువ తెలిపిన మార్పులకు గురి అయినట్లు భావించడం జరుగుతుంది.

1) వస్తూత్పత్తికి దూరంగా జరగడం

2) సమాజ కార్యక్రమాలకు దూరం

3) వ్యక్తిత్వాలను కోల్పోవడం

4) జీవన విధానాలపై నియంత్రణ కోల్పోవడం మొ॥

పెట్టుబడిదారి వ్యవస్థకు 'ఎల్లలు'లేని కారణంగా, యీ అసమాన ఆర్థిక అభివృద్ధి పరిస్థితుల కారణంగా జీవనోపాధికై యువత, తమ నూతన ఉద్యోగాలకు అవసరమైన విద్య / శిక్షణ పొందే భాగంలో తాము పుట్టినగడ్డకు, అడవితల్లికి, చేతివృత్తులకు దూరం చేయబడి రాష్ట్రంలోని మూడు ప్రాంతాలనుండి హైదరాబాద్‌కు చేరడం జరిగింది.

ప్రస్తుత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులు, మార్కెట్ల నియంత్రణ, తమ అదుపులో ఉంచుకునే ప్రణాళికలో భాగంగానే వివిధ ప్రాంతాలకు చెందిన లోక విద్యాధర సమాజాల్ని, ప్రాంతీయతత్వాల పేర ఒకరి ఎదురుగా ఒకరిని మొహరించ గలుగుతున్నారు.

చిన్న రాష్ట్రాలు మాత్రమే లోకవిద్యాధర సమాజానికి, పరిపాలనా పరంగా ప్రాంతీయ మార్కెట్‌లను, సేవా విభాగాలను సమర్ధవంతంగా నిర్వహించి, వారికి జీవనోపాధిని సమకూర్చగలవని 'లోకవిద్య'గాఢంగా విశ్వసిస్తుంది. ఈ కారణంగానే ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావాన్ని సమర్థిస్తుంది. ఇంతకుముందు సంచికలో చెప్పినట్లు, 'హైదరాబాద్' తెలంగాణా ప్రాంతాన్ని తన వైపు ఆకర్షించే బదులు, తన సామర్థ్యాన్ని తెలంగాణా ప్రజల అభివృద్ధి దిశగా వెనుకబడిన ప్రాంతాలలో గుర్తింపుకు నోచుకోని చేతి వృత్తులకు శిక్షణా కేంద్రాలు, ఉత్పత్తిని మార్కెటింగ్ చేసికోవడానికి తగిన అవకాశాలు కల్పించాలి. తెలంగాణా ప్రజలు, ప్రతికూల వాతావరణంలో కూడా ఎన్నో పోరాటాలు జరిపారు. ఈ పోరాట పటిమను వారి సహజ ఉత్పత్తి ప్రతిభాపాటవలతో మిళితం చేసినప్పుడు ఒక నూతన సామాజిక నిర్మాణానికి, తద్వారా అభివృద్ధికి వీలుకలుగుతుంది.

దీనికి కావాల్సిందల్లా ప్రభుత్వపరంగా 'లోకవిద్య' వృత్తులపై క్షేత్రస్థాయి పరిశోధన, తద్వారా లోకవిద్యాధరులలో నూతనశక్తి, నూతన మార్గాలు, ఆశాభావం, తద్వారా జీవన భృతికై గ్రామ ప్రాంతాల నుండి వలసల నిరోధం. ప్రజలకు దగ్గరగా, బాధ్యులుగా ఉండే చిన్న రాష్ట్రాల ఏర్పాటు ద్వారానే యిది సాధ్యమని విశ్వసిస్తున్నాం. ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు తరువాత, అభివృద్ధి ఏజెండాలో యీ అంశానికి తగిన ప్రోత్సాహకాలు ఉండగలవని విశ్వసిస్తున్నాం. తెలంగాణ ప్రజల సామర్థ్యాలకు అనుగుణంగా 'లోకవిద్య' విజ్ఞాన కూడలిగా ఒక ప్రణాళికను రూపొందించాల్సి ఉంది. తద్వారా అభివృద్ధి దిశలో నూతన ఆవిష్కరణలను మారిన ఆర్థిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఏర్పాటు చేయాలి.

పెట్టుబడిదారి వ్యవస్థ ద్వారా ఉత్పత్తి, మార్కెట్‌లను నిర్వహిస్తు మనుగడ సాగిస్తున్న ఏ ఉద్యమానికి లోకవిద్యాధర సమాజం తమ మద్దతును అందించదు. ఆవిధానం కొన్ని కోట్లమంది విద్యాధరులను వారి భూముల నుండి, అడవితల్లి ఒడినుండి, జీవనోపాధినుండి దూరం చేసింది. ఈ వ్యవస్థే, ఈనాడు ఉద్యమం పేరిట, ప్రాంతీయంగా లోకవిద్యాధరులను ఒకరికి ఎదురుగా ఒకరిని నిల్పింది.

మూడు ప్రాంతాలలోనూ గ్రామాల్లో స్వాభిమానంతో బ్రతికే పరిస్థితి కోసం కుటీర పరిశ్రమల వస్తువులు, చేనేత బట్టలు, చేతి వృత్తి వారి వస్తువులు, వ్యవసాయ పంటలకు సరియైన ధర చెల్లించి ఉపయోగించటం పెంచితే హైదరాబాద్ లాంటి పట్టణాలకు వలసలాగిపోతై. ఒకరంటే మరొకర్కి ద్వేషభావాలు మాయమౌతాయి.

రాబోయే కొత్త రాష్ట్రాల్లో, అన్ని జిల్లాల్లోనూ రాష్ట్రాస్థాయి కార్యాలయాల్ని, అన్నిప్రాంతాలలోనూ శాసన సభ, శాసనమండలి, హైకోర్టు మొ॥ వాటిని ఏర్పరిస్తే ప్రతీ జిల్లా కూడా అభివృద్ధి చెందుతుంది. విశాల దారిద్ర్య రాష్ట్రం మధ్యలో అత్యంత ధనిక హైద్రాబాద్ ద్వేషభావాల కేంద్రంగా ఇంకెంత మాత్రం ఉండదు.

ఈ సంక్షిష్ట పరిస్థితులలో, లోకవిద్యాధర సమాజ వ్యక్తిత్వం ఒక్కటే ఏం చేయాలనేది నిర్ణయిస్తుంది.

**- ప్రొ॥ బి. కృష్ణరాజులు**

**జ్ఞానం మానవుడు సంపూర్ణ మానవుడవటానికి దోహదపడాలి.**

# జ్ఞాన సహార్ సంవాద్ పంచాయితీ జూన్ 9న వారణాసిలో

వారణాసి చుట్టుప్రక్కల గ్రామాలలో భూసేకరణ కార్యక్రమం జరుగుతోంది. మురుగునీటి శుద్ధికేంద్రం, రవాణా టౌన్‌షిప్, నగర వ్యర్థాలను వేసే కేంద్రం, గంగానది వడ్డున సాంస్కృతిక టౌన్‌షిప్ సారనాద్ దగ్గర యాత్రికుల కొరకు నిర్మించే లోటస్ పార్క్, నీటిశుద్ధి ప్లాంటు, నివాస కాలనీలు, రింగ్‌రోడ్, గంగా ఎక్స్‌ప్రెస్ హైవే వంటి నిర్మాణాల కొరకు భూసేకరణ కొరకు ప్రజలకు నోటీసులిచ్చారు.

అధికారుల జోక్యంతో రైతులు పోరాట మార్గం చేపట్టారు. వారణాసికి చెందిన భారతీయ కిసాన్ యూనియన్ శాఖ వారణాసి చుట్టుప్రక్కల గ్రామాలలో మే 28న సంఘీభావ యాత్ర జరిపింది. జూన్ 9న జ్ఞానసహార్ సంవాద పంచాయితీ నిర్వహించింది. అభివృద్ధి పేరుతో జరుపుతున్న నిర్మాణాల వలన విస్థాపనకు, ఉపాధి కోల్పోవడంపై అనేక మంది రోజంతా చర్చ జరిపి ఈ క్రింది తీర్మానాలను ఆమోదించారు.

- పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలందరిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.
- రైతులు, చేతివృత్తుల, చిన్న దుకాణదారులపై పోలీస్, అధికారుల దౌర్జన్యాలను వెంటనే ఆపాలి.
- పట్టణ అభివృద్ధి పథకాలు, కార్యక్రమంపై గ్రామీణ ప్రాంత ప్రజలతో చర్చలు జరపాలి.
- ఈ పంచాయితీలో చుట్టుప్రక్కల గ్రామాలనుండి రాజకీయ కార్యకర్తలు, పట్టణ మేధావులు, చిన్న దుకాణాదారులు, రైతులు, భారతీయ కిసాన్ యూనియన్ నాయకులు, మహిళలు 20మంది పైగా మాట్లాడారు. 75 మంది పాల్గొన్నారు.
- విద్యాశ్రమం అవగాహన ప్రకారం భూసేకరణ మరియు అభివృద్ధిని చర్చల్లో కేంద్రంగా వుండకూడదు. భూమి రైతులు మరియు గ్రామీణ ప్రజలది, భూమిసేకరించేవారు బయటివారు ఎవరైనా గ్రామాల వ్యతిరేకులు, రైతుల వ్యతిరేకులుగానే వున్నారు.

ఎటువంటి చర్చ జరిగినా అంతిమంగా రైతులు భూమి కోల్పోవడంగానే వుంది. ఈ చర్చ జరగాల్సింది. ఆర్థిక వనరులు అనేవి అందరి అభివృద్ధికి తోడ్పడాలి. ఎంతమందికి ఉపాధి కల్గుతుంది అనేది ముఖ్యం. కావున రైతులు, వృత్తిదారులు ప్రశ్నించాల్సింది అభివృద్ధిని కాదు. తమ ప్రయోజనాల్ని. ప్రజలకు, రైతులకు, వృత్తిదారులకు, చిన్నదుకాణాదారులు ప్రయోజనాలు వారి అభివృద్ధి కొరకు చర్చించాలి. కొద్దిమంది అభివృద్ధి కొరకు త్యాగాలు చేసే వారిగా ప్రజలను చూస్తే సహించేది లేదు.

భారతీయ కిసాన్ యూనియన్ నాయకులు లక్ష్మణ్‌ప్రసాద్, దిలిప్‌కుమార్‌లు ఈ చర్చను కొనసాగిస్తామని, తమ భూములు, వనరులను కాపాడుకుంటూ అందరి అభివృద్ధి కొరకు పథకాలు రచించాలని, తద్వారా ప్రజల ఉపాధి రక్షించుకోవాలని పిలుపిచ్చారు.

**- విద్యాశ్రమం, వారణాసి**

## ఆగస్టు 7, 2013న భోపాల్‌లో లక్షమంది రైతులతో భారతీయ కిసాన్ యూనియన్ మహా ప్రదర్శన

మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్ పట్టణంలోని ఉద్యానవనంలో భారతీయకిసాన్ యూనియన్ ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్ రాష్ట్ర రైతుల, ఆదివాసీల, చిన్నవర్తకుల, చేతవృత్తుల వారి మహాసభ జరిగింది. ఈనాడు భూసేకరణ చేసి తమ భూములనుండి రైతులు వెళ్ళగొట్టబడటం విద్యుత్‌ను పరిశ్రమలకిచ్చి, పంటలకు భూమి తగ్గించడం, సరయిన ధరను చెల్లించకుండా వంటలు తెగ నమ్ముకోవడంతోపాటు చేతివృత్తులవారి ఉత్పత్తులకు గిట్టుబాటుధర ఇవ్వక పోవడం, గనుల తవ్వకాలు పేరుతో గిరిజనులను తమ ఆవాసాల నుండి వెళ్లగొట్టడం ఇవన్నీ కలిపి 3 లక్షలకు పైగా రైతులు ఆత్మహత్యలకు దారితీయడం పై విశ్లేషించారు.

పారిశ్రామిక పునర్ నిర్మాణానికి ప్రతీ ఏటా లక్షల కోట్లు రాయితీలిచ్చే ప్రభుత్వం రైతులకు అప్పులన్నీ పూర్తిగా రద్దు చేయవల్సిన అవసరాన్ని విశ్లేషించడం జరిగింది. ప్రస్తుత ఎన్నికల్లో అమలులో వున్న ఆర్థిక నమూనాను తిరస్కరించి లోకవిద్యఆధారిత జ్ఞానంపై ఆధారపడిన ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాను అమలు జరిపే రాజకీయాలకు నాంది ప్రస్తావన చేయడం జరిగింది. ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాను అమలు చేయలేని ప్రస్తుత అభివృద్ధి నమూనాను వేగంగాను, నెమ్మదిగాను అమలుజరిపే రాజకీయాలను పూర్తిగా వ్యతిరేకించాలని మహాసభ తీర్మానించింది.

**- లోకవిద్యజనాందోళన భోపాల్ ప్రతినిధి**

**జ్ఞానం లాభాపేక్ష కోసం పరిశ్రమ కారాదు**

## ప్రజల్నీ భూముల్నీ రక్షించాలంటే సేంద్రియ వ్యవసాయములోనే సాధ్యం

ప్రపంచంలో అనేక రంగాలలో వ్యవసాయ రంగం చాలా ముఖ్యమైనది. ఈ వ్యవసాయ రంగం ఇప్పుడు చాలా సమస్యలను అనేక ఆటుపోట్లకు గురౌతోంది. అధిక ఉత్పత్తులు సాధించాలనే తపనతో, రైతులు పురుగు మందులు, రసాయనిక ఎరువులు, కలుపు నివారణ మందులు మొదలగు వాటిని అధికంగా ఉపయోగిస్తున్నారు. దీని వలన పనికిరాని క్రిములతో పాటు పనికొచ్చే వానపాములతో సహా చనిపోయి మొత్తం భూమే నిర్జీవంగా మారిపోతోంది. విపరీతమైన సమస్యలను ఎదుర్కొనవలసి వస్తోంది. నేల, నీరు, గాలి. వాతావరణ కాలుష్యమునకు గురౌతోంది. తద్వారా వ్యవసాయ పనులు చేసేవారు అనేక రకాల వ్యాధులకు బలి అగుచున్నారు. వాతావరణం విషపూరితమౌతోంది. చివరగా ఆ భూమే చౌడుబారిపోయి సేద్యానికి పనికిరాకుండా పోవటం, బడ్జెట్లో వేలకోట్లు పెట్టి భూమిని సేద్య యోగ్యంగా పునరుద్ధరించటం మనం పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో చూస్తున్నాం.

ఇప్పుడు మనరాష్ట్ర రైతులు కూడా పురుగుమందులు, రసాయనిక ఎరువులు, చీడ నివారణ మందులు లేకుండా వ్యవసాయం చేయలేని పరిస్థితికి వచ్చారు. కాబట్టి దీనిని అధిగమించడానికి, రైతులకు ప్రత్యామ్నాయ మార్గములను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు సరి అయిన మార్గము సేంద్రీయ వ్యవసాయము అని చెప్పొచ్చు.

సేంద్రియ వ్యవసాయమంటే కృత్రిమముగా రసాయనిక పదార్థాలతో తయారు చేసిన ఎరువులు, పురుగు మందులు, కలుపు నివారణ మందులు, అధిక దిగుబడికి దోహదపడే కారకాలు మొదలగు వాటిని వాడకుండా చేయు వ్యవసాయాన్ని సేంద్రియ వ్యవసాయం అంటారు. ఈ వ్యవసాయ పద్ధతిలో కృత్రిమ రసాయనాలకు బదులుగా ప్రకృతి సిద్ధమైన ఎరువులను వాడ్తారు. అనగా పశువుల ఎరువు, వానపాముల ఎరువు (వెర్మికంపోస్టు), పంటల వ్యర్థ పదార్థాలు, ఆకు ఎరువులు, పచ్చిరొట్ట, ఇతర సేంద్రియ వ్యర్థ పదార్థాలు మరియు సహజ ఎరువులను వాడడం జరుగుతుంది.

పంటకు పట్టే చీడ పీడలను నివారించడానికి వేప, గానుగ, జిల్లేడు, తులసి, సీతాఫలము మొదలగు మొక్కల నూనెలను, కషాయములను, ఆవు మూత్రాన్ని ఉపయోగించొచ్చు. ఇవిగాక పంట మార్పిడి పద్ధతులను అనుసరించడం వలన నేల సారవంతమౌతుంది. చీడపీడలను సహజంగా తట్టుకొనే దేశవాళీరకాలను మరియు వంగడాలను ఎంచుకోవడం ద్వారా రసాయనిక పదార్థాల ఉపయోగాన్ని నిరోధించొచ్చు.

ఈ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయము చేయుటవలన, సమాజానికి ప్రభుత్వానికి చాలా లాభాలున్నాయి. ముఖ్యంగా

1) గ్రామాలలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం.
2) నేల, నీరు, గాలి మొదలగు సహజ వనరులను కాలుష్య బారినుండి తప్పించి తద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణమును అందించటం.
3) అత్యంత పోషక విలువలున్న ఆహార పంటలను పండించుట ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను అందించవచ్చు. తద్వారా అంతర్జాతీయ మార్కెట్లలో మన సరుకులకు విలువ పెరుగుతుంది.
4) భారీ రసాయనిక ఎరువుల కంపెనీల మీద పెట్టుబడులు తగ్గించి, ప్రభుత్వ ఆర్థిక భారము తగ్గించవచ్చు.
5) ఈ వ్యవసాయము ముఖ్యంగా చిన్నకారు, సన్నకారు రైతులకు చాలా ఉపయోగకరముగా ఉంటుంది.
6) ఈ వ్యవసాయానికి మెట్టభూములు, తక్కువ నీరు సరిపోతాయి.

కాబట్టి మన వ్యవసాయ రంగానికి మళ్ళీ పూర్వవైభవం తీసుకొని రావాలంటే మన సాంప్రదాయ పద్ధతులను పరిశీలించి, ఆధునీకరించి, ప్రస్తుత వ్యవసాయంలో ఉపయోగపడేలా చూసుకోవాలి. ఆర్థికంగా నష్టపోయి, చివరికి అప్పుల పాలైన రైతులను, ఆత్మహత్యల నుండి కాపాడగలగడం అనేది ఈ వ్యవసాయము యొక్క ముఖ్యోద్దేశ్యం.

కాబట్టి ఈ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయము చేయుట వలన భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణమును, వాతావరణ సమ తుల్యాన్ని సాధించిన వాళ్ళవుతాం.

**పి. శ్రీవల్లి**

## 'ఆకుపచ్చ' విప్లవం సృష్టించిన విధ్వంసం నుండి బయటపడదాం

దేశంలో 'ఆకుపచ్చ విప్లవం' పేరుతో హైబ్రిడ్ విత్తనాలతో, అత్యధిక నీటివాడకంతో పారిశ్రామిక వ్యవసాయం విధానం అమలులో భాగంగా అమలుచేసిన విధానాలు సాంప్రదాయ చెరువు, కుంటలను ధ్వంసం చేసాయి. బహుళార్ధ సాధక నీటి ప్రాజెక్టులు కొన్నిచోట్ల రాగా, బోరుబావులు, ట్రాక్టర్లు, ఎరువులు రసాయనిక ఎరువులు పురుగు మందులు 'ఆకుపచ్చ విప్లవం' పేరుతో వచ్చాయి. ఈ విధానాలు కొన్ని ప్రాంతాల్ని ప్రాజెక్టు నీళ్ళతో ముంచు కొన్ని ప్రాంతాలను బంజరుభూములు, ఎడారులుగా మార్చి వేశాయి. చెరువుల నీటి నిల్వ చేయడం అనే విధానం ఒక పక్క బోర్ల ద్వారా భూగర్భజలాలు అనేది విచ్చల విడిగా వాడుతూ ఇంకొక పక్కన చెరువులు నిండడం సాధ్యంకాదు. నిండని ప్రాజెక్టులు రైతుల మధ్య ఘర్షణలకు ఉపయోగపడ్తున్నాయి.

ఉదా : చిత్తూరు జిల్లాలో సువర్ణముఖి నదిపై ఆకస్మికంగా వరదలు వచ్చేవి. ఇసుక నేలల్లో నీరు నిల్వ చేసేటందుకు అనువుగా లేనందున నదిపై ప్రతి కి.మీ.వద్ద ఇసుక తొలగించి బంకమట్టితో నింపి భూమిలోపల ఆనకట్టలు నిర్మించడంవల్ల 200-300 అడుగుల లోతుల్లో ఉన్న భూగర్భజలాలు 14 అడుగుల పైకి ఎదిగి వచ్చాయి. ఏ ప్రాంతంలోనయినా 2 నుండి 3 సం॥ల బోర్ బావులు ఆపేస్తే చెరువులన్నీ పూర్తి స్థాయిలో మళ్ళీ కళకళలాడతాయి. ఉపరితల నీటితో భూగర్భ జలాలతో రెండూ కలిపి వ్యవసాయం చేయడం అన్ని సందర్భాల్లో సాధ్యంకాదు. రెండూ భిన్నమైనవి. బోర్‌బావులు చెరువు వ్యవస్థను సజీవంగా వుంచలేవు. వాన నీటిపై ఆధారపడి వ్యవసాయం చేసే విస్తార ప్రాంతంలో ట్రాక్టర్లు, అధిక రసాయనిక ఎరువులు వాడకం, పెద్ద ఎత్తున చెట్లను నరకడం, ద్వారా ఎడారులుగా మారుస్తున్నాయి. ఎండాకాలంలో రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో పర్యటిస్తే భూమిపై పచ్చదనం అనేది లేకుండా ఎడారిని తలపిస్తాయి. ఈ పరిస్థితికి మూల కారణం వర్షం ద్వారా వచ్చే వాననీటిని సక్రమంగా భూమిలోకి ఇంకించలేకపోవటం వల్లనే జరుగుతోంది. రైతులు తమ భూములో పడ్డ వర్షం నీటిని చిన్న చిన్న కుంటలు నిర్మించి నిల్వ చేయడం, కొంత భాగంలో గడ్డిని పెంచడం, తీగకూరగాయలు వంటి పంటల వలన వర్షంద్వారా కురిసిన నీరు భూమిపై పొరలలో వుండి పర్యావరణ పరిరక్షణ జరుగుతుంది. ఈ పద్ధతి కాకుండా, విచ్చలవిడిగా బోర్లు వేసి, కొద్ది మొత్తంగా వున్న భూగర్భజలాల్ని, తోడేస్తే జరిగేది చెరువుల, కుంటల వ్యవస్థ ధ్వంసం తప్ప వేరు కాదు. అంతేకాదు వాగుల్లో నదుల్లో ఇసుక త్రవ్వకాలు పరిమితికి మించి చేయటం విధ్వంసం వల్ల భూగర్భజలాల లభ్యత రోజురోజుకు తగ్గిపోయి నీరు లభించక ఎడారులుగా మారిపోతాయి. ఈనాటి పరిస్థితికి మూలకారణం ఇదే. పారిశ్రామిక వ్యవసాయ విధానం వలన రైతు బహుళజాతి సంస్థల దోపిడికి గురై, అప్పుల పాలై గిట్టుబాటు రేటు లేక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన స్థితి ఏర్పడింది. ప్రత్యామ్నాయంగా సాంప్రదాయ వ్యవసాయ విధానం ద్వారా చిరుధాన్యాలు, భిన్న పంటల విధానం అమలుచేయడంవలన పర్యావరణ సమతూకం ఏర్పడి స్థానిక మార్కెట్ల ద్వారా రైతులు గిట్టుబాటు రేటు పొంది ఆర్థికంగా బలోపేతమవుతారు.

వాతావరణ మార్పులకు కారణం పారిశ్రామిక వ్యవసాయ విధానంలో వుంది. అధికంగా ఎరువులు, రసాయనిక ఎరువుల వాడకం వలన భూమి పై పొరల్లో సాంద్రత కోల్పోయి, పంట దిగుబడులు తగ్గుతున్నాయి. 2013-14లో కేంద్ర ప్రభుత్వం భూమిలో సాంద్రత పెంపొందించే చర్యలకు 5000 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించడం ద్వారా వాతావరణ కాలుష్యం ఎంత తీవ్రంగా వుందో, పారిశ్రామిక వ్యవసాయ విధానం ఎటువంటి తీవ్ర విధ్వంసం కలగచేసిందో మనం అర్థం చేసికోవాలి. ఇకనైనా ఎరువులు, రసాయనిక ఎరువులకు స్వస్తి చెప్పిసాంప్రదాయ. వ్యవసాయ పద్ధతులను పునరుద్ధరించకపోతే రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలను ఎడారులుగా మారకుండా నిరోధించలేం ఇది పాలకులు పశ్చిమ దేశాలను గుడ్డిగా అనుసరించిన ఫలితంగా ఏర్పడిన పరిస్థితి. ఈ విధానాలను నిరసించినడా॥ రిచారియా వంటి వ్యవసాయశాస్త్రజ్ఞులను, మేధావులను వేధించి వెళ్ళగొట్టారు. కావున ప్రజలు గ్రామగ్రామాన స్త్రీలు, పురుషులు కమిటీలుగా ఏర్పడి స్థానికంగా బోరుబావులను నియంత్రించి, ఇసుక తవ్వకాలు పరిమితులకు మించి చేయడాన్ని నిరోధించాలి. చెట్లు పెంచి సాంప్రదాయ వ్యవసాయాన్ని పునరుద్ధరించే వైపు ప్రజల్ని కదలించాల్సి వుంది.

**- కె.జె. రామారావు**

## గిరిజనులను నాగరికత పేరుతో

మారుమూల కొండ ప్రాంతాలలో అడవుల్లో నివశించే గిరిజనులను నాగరిక సమాజంలోకి తీసుకు వస్తాము, మైదాన ప్రాంతాల్లోని సామాన్య జనంతో మమేకమైపోయేటట్టు తీర్చి దిద్దుతామని కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రారంభించి కొన్ని అండమాన్ గిరిజన జాతులను జార్ఖండ్‌కు తరలించడం ఈ ప్రత్యామ్నాంలో యిమడలేక పురుషులంతా బొగ్గగనులలో బానిసలుగాను, స్త్రీలు మురికి కూపాలలో వ్యభిచారుణులుగాను మారిపోయి 'బో' అనే తెగకు చెందిన మనుషులు ఈరోజు పూర్తిగా మాయమైపోయారు. వారి జాతే అంతరించి పోయింది.

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. A.P.- 60
Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. A.P.-500 060.

RNI Regd. No. APBIL/2012/50668 Postal Regn. No. HSE/677/2013-2015



## ہندوستان کی عوام اور اسکی

بے ایمانی کی صلہ کوئی مذہب نہیں دیتا کیونکہ اسکے دھم پر کوئی نظام ٹیک نہیں پاتا. یہ سماج کو پتن کے راستے پر لے جاتی ہے. پھر بھی آج کے ہندوستان میں بے ایمانی جیون کے ہر رنگ میں بسی ہوئی نظر آتی ہے. نتیزا یہ کہ عام آدمی جندگی سے پریشن ہو گیا ہے اور جندگی کی ضرورتوں کو پورا نہیں کر پا رہا ہے. بے ایمانی کا شکار یہ آدمی بیمانوں کی زندگی کی چمک دھمک بھی دیکھ رہا ہے. دن ب دن نابرابری کا ماحول اپنی پکڈ مضبوط کیے جا رہا ہے جسکی وجہ سے سماج میں جرم اور جرم کرنے والوں کی تعداد میں اضافہ ہو رہا ہے. نوجوانوں کو اپنی زندگی کے منصوبہ بنانے کے لئے کوئی راستہ نظر نہیں آرہا. تعلم آفتا اور انپڈ دونو کا حال برا تو ہے ہی، لیکن فرق اتنا ہے کہ انپڈ شاید کوئی چھوٹا موٹا کام ڈونڈ لے، پر تلیمشدہ نوجوان کو یہ بھی نسب نہیں.

اسکی وجہ یہ ہے کہ جس ترہ کے پیشے سے متلعق کالج وضعد میں اہے ہیں انکا مکسد علم دینا نہیں

## گربت – حصہ ۱۰

بلکی ہر کسم کا طریقہ اپناتے ہوا ے مال کمانا ہے. ایسے بدنصیب بچے جو پشاور بننے کی آرزو رکھتے ہیں، ٤ یا 7 سالوں کی باد اس کابل نہیں ہوتے کہ انھے من متابِک نوکری مل سکے. ایک چھوٹے سے چھوٹے سکول میں نوکری نہیں ملتی کیونکہ انکے لئے یہ بہت جیادہ پڑے لکھ مانے جاتے ہے، ایک کلرک کی جگہ بھی انھے نہیں ملتی.

سوچیے انکے والدوں کے بارے میں جو جیون بھر کی کمآیی انکی تعلم میں لگاتے ہیں، صرف اپنے بچوں کو ناکارہ دیکھنے کے لئے! کہنے کو توسرکار نے سہی نظام کے لیے سب انتظام کیے ہیں، لیکن اصلیت میں سب نیموں کو نظر انداز کیا جا رہا ہے. سبسے بڑی بے ایمانی لاکھوں کی تعداد میں ہر سال پیشوار نکلنے میں ہے؛ کیونکہ اگر یہ بھی ماں لیا جائے کہ سب کچھ سہی طریقوں سے ہو رہا ہے پھر بھی اتنی نوکریاں ہر سال کہاں سے پیدا ہونے والی ہیں؟

## సహజవనరుల వెలికితీతతో మారుతున్న పర్యావరణం - నగరాలకు వలసపోతున్న ప్రజలు

తెలంగాణాలో బొగ్గు బావులు, కొండప్రాంతాల్లో తవ్వకాలు, వాగుల్లో, నదుల్లో, చెరువుల్లో ఇసుక తవ్వకాలు, ఇనుపఖనిజంకోసం, సహవనరులైన ఆయిల్, గ్యాస్, ఖనిజాలకోసం అభివృద్ధి చెందిన దేశాల్లో కార్పొరేట్ కంపెనీలు పోటీలుపడి పెట్టుబడులు పెట్టడం, సహజవనరుల వెలికితీత వలన పర్యావరణం ధ్వంసం అవుతున్న ప్రజలు ఉపాధి కోల్పోయినా, తాగునీరు, సాగునీరు నష్టపోతున్న ప్రజలప్రాణాల కన్నా సహజవనరులకు తరలింపులో పాలకులు అధిక శ్రద్ధ చూపిస్తున్నారు. చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, అరకు, ఖమ్మం, తెలంగాణా జిల్లాలలో జరుగుతున్న తవ్వకాలు, ఇకముందు అభివృద్ధి పేరుతో జరగబోయే వనరుల దోపిడిని నిలువరించకుండా జరగబోయే విధ్వాంసాన్ని నిరోధించలేం. చైనాకు సరిహద్దున ఉన్న మంగోలియా దేశ అనుభవాలు మన దేశంలోని భవిష్యత్ పరిణామాలకు పోలిక ఉంది.

మంగోలియా ప్రపంచంలోని అతి సంపన్నదేశం. రాగి, బొగ్గు, మాల్టినమ్, తగరం, టంగ్‌స్టన్, బంగారం వంటి ఖనిజాలు భారిగా ఉన్నదేశం. ఒక్క 'తవాన్ తోల్గోయ్' రాగి బంగారు గనుల రాబడితో మంగోలియా జాతీయోత్పత్తి 2010 నుంచి 2011 వరకు 6.4 నుంచి 17.3 శాతానికి చేరింది. వృద్ధి రీత్యా అభివృద్ధిలో ముందున్నది. ఈ ఖనిజ ఆదాయంతో 27.5 లక్షల మంగోలియన్లు కోటీశ్వరులై పోతారు. కానీ ఈ లక్షల కోట్ల డాలర్ల విలువగల ఖనిజాన్ని అమెరికా, బ్రిటన్ సంస్థలు కొల్లగొడుతున్నాయి. కెనడా యూరప్‌దేశాలు, జపాన్, ఉత్తరకొరియా, చైనా, రష్యా భారత్ వంటి దేశాలు ఈ ఖనిజాలు కొరకు మంగోలియాకు పెట్టుబడులు ప్రవహింపచేస్తున్నారు. మంగోలియా ఎగుమతులలో 95 శాతం బొగ్గు రాగి తదితర ఖనిజాలే. వాటిలో 90 శాతం చైనా దిగుమతి చేసుకొంటోంది.

అంతర్జాతీయ గుత్త కార్పొరేషన్లు చేపట్టిన విచ్చలవిడి తవ్వకాలు, పరిశ్రమల కాలుష్యం వాతావరణ మార్పులకు కారణమయ్యాయి. నాలుగేళ్ళకే గుర్రపుస్వారీ మొదలెట్టి, మందలు తోలుకుంటూ స్వేచ్ఛా విహారం చేసే మంగోలియాలు గనులలో కూలీలుగా మారి అర్ధాకలితో తక్కువ వేతనాలతో చిన్న వయస్సులోనే మొగ్గల్లా రాలిపోతున్నారు. చైనా నుండి, కొరియా నుండి మంగోలియా పట్టణాలకు వలస వస్తున్న వారితో పనిలో నైపుణ్యంలో పోటీ పడలేక మంగోలులు తక్కువ వేతనాలకే పరిమితమవాల్సివస్తోంది.

2009-10లో ఎన్నడూ ఎరగని మంచు తుఫానులు మంగోలియాలో విరుచుకుపడడంతో లక్షల సంఖ్యలో పశువులు నీరు, గడ్డిలేక మృత్యువాత పడ్డాయి. 9 అడుగుల ఎత్తు మంచు పేరుకోవడంతో వేల సంఖ్యలో ప్రజలు మరణించారు. ముంచుకొస్తున్న వాతావరణ ఉధృతం, ప్రజల ప్రాణాల రక్షణ కన్నా ఖనిజ సంపద తరలింపుకు కార్పొరేట్ కంపెనీలు శ్రద్ధ చూపిస్తున్నాయి.

సంస్కరణల అమలుతో చేతివృత్తులను, వ్యవసాయాన్ని నష్టపరిచి ప్రజలను మన కూలీలుగా పట్టణాలకు తరలించిన పాలకులు నగరాల్లో అభివృద్ధి చెందిన వెనకబడిన ప్రాంతాల మధ్య పోటీపెట్టి ప్రజల మధ్య వైరుధ్యాలకు, అసమానతలకు పాలకులు బీజాలు వేస్తున్నారు. వ్యవసాయదార, కుటీరపరిశ్రమలు, వ్యవసాయం చేనేత రంగాలకు ప్రోత్సహిస్తే అనేకమందికి ఉపాధి అవకాశాలుచూపించి వలసలు నిరోధించవచ్చు. ప్రాంతాల స్వయం పోషకత్వం, వనరుల పరిరక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం వనరులపై ఆదిపత్యాన్ని వ్యతిరేకించి స్వయం పాలన కోసం ఉద్యమించడం ద్వారానే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ఈ వైపుగా ప్రజలు ఉద్యమించాలి.

**జ్ఞానం సమాజంలోనుంచే ఉద్భవిస్తుంది.**

**మీకు తెలుసా!**

**ఈ రోజు కిలో మొక్కజొన్న 15 రూపాయలు. కిలో మొక్కజొన్న అటుకులు మోహన్ కంపెనీ వారు రూ. 205 (200 గ్రాముల ప్యాకెట్లు రూ. 41 మాత్రమే)కి అమ్ముతున్నారు. ఈ అటుకులు కార్న్‌ఫ్లాక్స్ పేరుతో గొప్ప వాళ్ళు రోజూ ఇంటిల్లపాది తింటారు.**

**- తటవర్తి నారాయణరావు**

**జ్ఞానం మానవుడు సంపూర్ణ మానవుడవటానికి దోహదపడాలి.**

**అన్ని రకాల విద్యలు, వృత్తులు సమానమే**

మా సంస్థ గురించి మరియు పాత పత్రికల గురించి చూడవల్సిన
వెబ్ పేజీ : Loka Vidya blogspot vidyaashram
**http : // www.vidyaashram.org/lokavidya_prapancham.html.**
**http : // vidyaashram.org/papers/LJA-Announcement_Telugu.pdf**

**BOOK - POST PRINTED MATTER**
**1 - SEPTEMBER - 2013**

**To**

______________________

______________________

______________________

______________________

వ్యాసాలు, ఉద్యమ వార్తలు పంపించవలసిన చిరునామా :
**Loka Vidya Prapancham**
**D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters,**
**Saroornagar (M), R.R. Dist. A.P.- 500 060 Ph : 040-24152155**
**e-mail : tnrkoundinyasa@yahoo.com**

**Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. A.P.- 60**
**Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. A.P.-500 060.**